శ్రీరస్తు

శుభమస్తు

శ్రీ మార్కండేయ విరచిత

శ్రీ చంద్రశేఖర అష్టకమ్

- భావార్థముతో. -



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



శ్రీ మార్కండేయ విరచిత

- - - = = = - - -

శ్రీ చంద్రశేఖర అష్టకమ్ - భావార్థముతో.

చంద్రశేఖర! చంద్రశేఖర! చంద్రశేఖర! పాహి మామ్।
చంద్రశేఖర! చంద్రశేఖర! చంద్రశేఖర! రక్ష మామ్॥

చంద్రుని శిరస్సుపై ధరించే ఓ పరమేశ్వరా, నేను మిమ్ములను శరణు వేడుతున్నాను.
చంద్రుని శిరస్సుపై ధరించే ఓ పరమేశ్వరా, మీరు నన్ను ఎల్లవేళలా రక్షించండి.

01. రత్నసాను శరాసనం రజతాద్రి శృంగ నికేతనం।
శింజినీకృత పన్నగేశ్వర మచ్యుతానల సాయకమ్॥
క్షిప్రదగ్ధ పురత్రయం త్రిదివాలయై రభివందితం।
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమః॥

రత్నములతో కూడిన కొండచరియలుగల మేరుపర్వతమును ధనస్సుగాను, పాములకు అధిపతియైన వాసుకిని అల్లెత్రాడుగాను, మహావిష్ణువును అగ్నిబాణముగాను చేసుకొని, త్వరితగతిని త్రిపురములను దహించి, దేవతలచే స్తుతింపబడునట్టి, చంద్రుని శిరస్సున ధరించిన శివుని నేను ఆశ్రయించితిని. యముడు నన్నేమి చెయ్యగలడు?

మణులు, రత్నములతో కూడిన ధనుస్సును, హిమపర్వతం నెలవుగా సర్పరాజైన వాసుకి వింటి తాడుగా, నారాయణుని బాణాలుగా ధరించి త్రిపురములను ఛేదించిన చంద్రశేఖరుడుండగా ఈ యముడు నన్ను ఏమి చేయగలడు.

02. పంచపాదప పుష్పగంధ పదాంబుజద్వయ శోభితం।
ఫాలలోచన జాతపావక దగ్ధమన్మధ విగ్రహమ్॥

భస్మదిగ్ధ కళేబరం భవనాశనం భవమవ్యయం।

చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమః”

- - - - - -

పంచవృక్షములయొక్క సుగంధభరితమైన పుష్పములచే శోభిల్లు పాదపద్మద్వయం కలవాడు, ఫాలనేత్రమునుండి వెలువడిన అగ్నిచే మన్మథుని రూపమును దహించిన వాడు, భస్మముచే నిండిన శరీరము కలిగి భవమును నశింపచేయువాడు, అధీయమైన పుట్టుక గలవాడు, శాశ్వతుడు ఐన చంద్రుని శిరస్సున ధరించిన శివుని నేను ఆశ్రయించితిని. యముడు నన్నేమి చెయ్యగలడు?

కమలములవంటి పాదములతో ప్రకాశించువాడు, మన్మధుని తన మూడవ నేత్రంతో బూడిద చేసినవాడు, బూడిదను శరీరంపై ధరించువాడు, నాశనం లేనివాడు అయిన చంద్రశేఖరుడుండగా ఈ యముడు నన్నేమి చేయగలడు.

03.మత్తవారణ ముఖ్యచర్మ కృతోత్తరీయ మనోహరం।

పంకజాసన పద్మలోచన పూజితాంఘ్రి సరోరుహమ్॥

దేవసింధు తరంగశీకర సిక్తశుభ్ర జటాధరం।

చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమః॥

- - - - - -

శ్రేష్టమైన మదపుటేనుగుయొక్క చర్మమును అందమైన ఉత్తరీయముగా చేసుకొని, బ్రహ్మ, విష్ణువులచే పూజించ బడిన పాదపద్మములు కలవాడు, ఆకాశగంగ యొక్క అలల నీటి తుంపరలచే శుభ్రమైన జటలు కలవాడు, చంద్రుని శిరస్సున ధరించిన శివుని నేను ఆశ్రయించితిని. యముడు నన్నేమి చెయ్యగలడు?

గజ చర్మధారి, బ్రహ్మాది దేవతల చేత అర్చింపబడు పాదములు కలవాడు, గంగను శిరస్సున ధరించినవాడు అయిన చంద్రశేఖరుడుండగా ఈ యముడు నన్నేమి చేయగలడు.

- - - - - -

04. యక్షరాజ సఖం భగాక్షహరం భుజంగ విభూషణం।
శైలరాజ సుతా పరిష్కృత చారువామ కళేబరమ్॥
క్ష్వేలనీలగళం పరశ్వధ ధారిణం మృగధారిణం।
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమః॥

- - - - - -

కుబేరుని మిత్రుడు, పాములను ఆభరణములుగా ధరించి, పార్వతీదేవిచే అలంకరింపబడిన ఎడమభాగము కలవాడు, విషముచే నల్లబడిన కంఠము కలిగి, గండ్రగొడ్డలిని, మృగమును ధరించినవాడు, చంద్రుని శిరస్సు ధరించిన శివుని నేను ఆశ్రయించితిని. యముడు నన్నేమి చెయ్యగలడు?

కుబేరునికి మిత్రుడు, సర్పములను భూషణములుగా ధరించువాడు, అర్ధనారీశ్వరుడు అయిన చంద్రశేఖరుడుండగా ఈ యముడు నన్నేమి చేయగలడు.

- - - - - -

05. కుండలీకృత కుండలేశ్వర కుండలం వృషవాహనం।
నారదాది మునీశ్వర స్తుతవైభవం భువనేశ్వరమ్॥
అంధకాంతక మాశ్రితామర పాదపం శమనాంతకం।
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమః॥

- - - - - -

చుట్టగా చెయ్యబడిన పామును చెవిపోగులుగా ధరించిన వాడు, ఎద్దును వాహనముగా కలిగి నారదాది మునీశ్వరులచే స్తుతించబడిన వైభవముగల భువనేశ్వరుడు, అంధకుడనే రాక్షసునిచంపి ఆశ్రితులపాలిట కల్పవృక్షమైనవాడు, యముని పాలిట యముడు, చంద్రుని శిరస్సున ధరించిన శివుని నేను ఆశ్రయించితిని. యముడు నన్నేమి చెయ్యగలడు?

సర్పములు కర్ణాభరణములుగా కలిగి, నారదాది మునులచే స్తుతించబడు వాడు, అంధకాసుర సంహారి, భక్తులకు అభయమును ప్రసాదించువాడు అయిన చంద్రశేఖరుడుండగా ఈ యముడు నన్నేమి చేయగలడు.

\- - - - - -

06\. భేషజం భవరోగిణా మఖిలాపదామప హారిణం।
దక్షయజ్ఞ వినాశనం త్రిగుణాత్మకం త్రివిలోచనమ్॥
భుక్తిముక్తి ఫలప్రదం సకలాఘ సంఘనిబర్హణం।
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమః॥

\- - - - - -

పుట్టుక అనే రోగము కలవారికి మందు వంటివాడు, అన్ని ఆపదలను తొలగించువాడు, దక్షుని యజ్ఞమును నాశనమొనర్చినవాడు, మూడు గుణాలు, మూడు కన్నులు కలిగి భుక్తిని, ముక్తిని, ఫలాలను యిచ్చువాడు, సమస్త పాప సముదాయమును తొలగించువాడు, ఐన చంద్రుని శిరస్సున ధరించిన శివుని నేను ఆశ్రయించితిని. యముడు నన్నేమి చెయ్యగలడు?

దుఃఖ భరితమైన జీవితమును బాగు చేయగల వైద్యుడు, దక్ష యజ్ఞమును ధ్వంసము చేసినవాడు, భక్తి ముక్తిలను ప్రసాదించ గలిగినవాడు అయిన చంద్రశేఖరుడుండగా ఈ యముడు నన్నేమి చేయగలడు.

\- - - - - -

07\. భక్తవత్సల మర్చితం నిధి మక్షయం హరిదంబరం।
సర్వభూతపతిం పరాత్పర మప్రమేయ మనుత్తమమ్॥
సోమవారుణ భూహుతాశన సోమపానిల ఖాకృతిం।
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమః॥

- - - - - -

భక్తులపట్ల వాత్సల్యము కలవాడు, భక్తులచే ఆర్చించబడేవాడు, అక్షయనిధి వంటివాడు, ఆకుపచ్చని వస్త్రాలు ధరించి సర్వభూతాలకు అధిపతియైనవాడు, పరముకంటే పరమైనవాడు, కొలుచుటకు వీలులేనివాడు, తనకంటే ఉత్తముడు లేనివాడు, సోమరసమును వారుణిగా, భూమిని అగ్నిగా కలిగి సోమరస పానము చేయువారి అందరి రూపము తానే ధరించినవాడు, పాప సముదాయమును తొలగించువాడు ఐన చంద్రుని శిరస్సున ధరించిన శివుని నేను ఆశ్రయించితిని. యముడు నన్నేమి చెయ్యగలడు?

భక్తుల హృదయ చోరుడు, ఆద్యంతములు లేనివాడు, ఎవరికీ అర్థం కానివాడు, పంచ భూతములు అర్చించువాడు అయిన చంద్రశేఖరుడుండగా ఈ యముడు నన్నేమి చేయగలడు.

- - - - - -

08. విశ్వసృష్టి విధాయినం పునరేవ పాలన తత్పరం।
సంహరంత మపి ప్రపంచ మశేషలోక నివాసినమ్॥
క్రీడయంత మహర్నిశం గణనాథయూథ సమన్వితం।
చంద్రశేఖర మాశ్రయే మమ కిం కరిష్యతి వై యమః॥

- - - - - -

అసంఖ్యాకులైన లోకులకు నివాసమైన సమస్త ప్రపంచమును సృష్టి చేయువాడు, తాను సృష్టించినదానిని పాలించుటయందు నిమగ్నుడైయున్నవాడు, దానిని మరల సంహరించువాడు, గణములతో కలసి రాత్రింబగళ్ళు క్రీడించువాడు ఐన చంద్రుని శిరస్సున ధరించిన శివుని నేను ఆశ్రయంచితిని. యముడు నన్నేమి చేయ్యగలడు?

ఈ విశ్వమును సృష్టించి పాలించువాడు, అన్ని కాలములందు నర్తించువాడు, జగదీశ్వరుడు అయిన చంద్రశేఖరుడుండగా ఈ యముడు నన్నేమి చేయగలడు.

- - - - - -

ఫలశ్రుతి:

09. మృత్యుభీత మృకండ సూను కృతస్తవం శివసన్నిధౌ।
యత్ర కుత్ర చ యః పఠేన్నహి తస్య మృత్యుభయం భవేత్॥
పూర్ణమాయుర రోగతా మఖిలార్థ సంపద మాదరం।
చంద్రశేఖర ఏవ తస్య దదాతి ముక్తి మయత్నతః॥

- - - - - -

మృత్యుభయముచే మార్కండేయుడు చేసిన ఈ శివ స్తోత్రమును శివుని సన్నిధిలోకాని లేదా ఎక్కడో ఒకచోట పఠించినో అతనికి మృత్యుభయము కలుగదు. సంపూర్ణమైన ఆయుష్షు, ఆరోగ్యము, సర్వసంపదలు కల్గును.

మార్కండేయునిచే స్తుతించబడిన ఈ స్తోత్రమును పఠించువారికి అకాల మృత్యు భయము తొలగి ఆరోగ్యము, ఐశ్వర్యము, సుఖ జీవితమును పొంది అంత్యమున ముక్తిని పొందుదురు.

- - - - - -

10. చంద్రశేఖర! చంద్రశేఖర! చంద్రశేఖర! పాహి మామ్।
చంద్రశేఖర! చంద్రశేఖర! చంద్రశేఖర! రక్ష మామ్॥

- - - - - - - - - - - - - -

చంద్రుని శిరస్సుపై ధరించే ఓ పరమేశ్వరా, నేను మిమ్ములను శరణు వేడుతున్నాను.
చంద్రుని శిరస్సుపై ధరించే ఓ పరమేశ్వరా, మీరు నన్ను ఎల్లవేళలా రక్షించండి.

- - - - - -

// ఇతి మార్కండేయ కృత శ్రీ చంద్రశేఖరాష్టకమ్ సంపూర్ణమ్ //

- - - - - - - - - - - - - -

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



Kiron Type Institute

